# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 186 మంగళవారం 28-05-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

### తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# పంచాయతీ ఎన్నికలు మరింత ఆలస్యం!

- వచ్చే ఏడాది జనవరిలో జరిగే అవకాశం..
- ఫైనల్ కాని బీసీ కులగణన, రిజర్వేషన్లు
- ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు 23 శాతం
- 42 శాతానికి పెంచుతామన్న కాంగ్రెస్
- ఇందుకోసమే ఎన్నికలు లేట్
- వెంటవెంటనే పంచాయతీ, మున్సిపాలిటీ ఎలక్షన్స్




**హైదరాబాద్:** తెలంగాణలో వరుస ఎన్నికలు హోరెత్తిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక. వీటి తర్వాత అందరి దృష్టి స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది. అయితే.. ఈ ఎన్నికలు జూలైలో నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. కానీ.. ఈ ఎన్నికలు వచ్చే ఏడాది జనవరిలో జరిగేలా ఉన్నాయని ప్రభుత్వ వర్గాల నుంచి వస్తున్న సమాచారం. దీనికి బలమైన కారణం బీసీల రిజర్వేషన్లు. బీసీ రిజర్వేషన్ ఖరారు కాకుండా, ఎన్నికలు వెళ్లొద్దని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. బీసీ కులగణన, రిజర్వేషన్లను ఫైనల్ చేయడానికి కనీసం నాలుగైదు నెలల సమయం పడుతుంది. దీంతో.. జనవరిలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జనవరిలో పంచాయతీ ఎన్నికలు ఆ వెంటనే మున్సిపాలిటీలకు కూడా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈలోపు బీసీ జనాభా లెక్కింపు, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ కులగణన చేపట్టి, స్థానిక సంస్థల్లో వారి రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు 23 శాతం మాత్రమే ఉన్నాయి. దీంతో చట్ట సవరణ చేయాలంటే కనీసం నాలుగైదు నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగనున్నది. ఇక జూలైలో మండల పరిషత్ చైర్మన్లు, జెడ్పీ చైర్మన్ల పదవీ కాలం కూడా ముగిస్తే.. వాటికి కూడా స్పెషల్ ఆఫీసర్లను నియమించే అవకాశం ఉంది. మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీకాలం వచ్చే ఏడాది జనవరి ముగుస్తుంది. అక్కడ కూడా ప్రత్యేక అధికారులను నియమిస్తారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతం..



**హైదరాబాద్:** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. మొత్తం 12 జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 52 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం 4,63,839 మంది ఓటర్లున్నారు. పోలింగ్ కోసం మొత్తం 605 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నిక బ్యాలట్ పేపర్ ద్వారా నిర్వహించారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటర్లుగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సోమవారం స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయగా.. ప్రైవేటు సంస్థలు, కార్యాలయాల్లో పనిచేసే వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పనివేళల్లో వెసులుబాటు కల్పించారు. ఒక పోలింగ్ కేంద్రంలో సగటున 800 మంది ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. పట్టణాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పోలింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. 283 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికలో నోటా ఆప్షన్ ఉండదు. ఈ ఎన్నికకు నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రిటర్నింగ్ అధికారి (ఆర్వో)గా వ్యవహరిస్తున్నారు. జూన్ 5న ఓట్ల లెక్కింపు ఉండనుంది. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రధానంగా మూడు పార్టీల మధ్య పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న), బీజేపీ నుంచి ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ తరపున ఏనుగుల రాకేశ్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో పలు పార్టీలకు చెందిన పలువురు నేతలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సూర్యాపేటలోని జూనియర్ కళాశాలలో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఓటు వేశారు. భువనగిరి జిల్లా తుర్కపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న దంపతులు , హన్మకొండలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రవీందర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగొండ పట్టణంలోని డైట్ కళాశాలలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఆయా జిల్లా కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# తెలంగాణ రాష్ట్ర అధికార చిహ్నాన్ని ఖరారు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- ఎంపిక చేసిన దానిలో కొన్ని మార్పులను సూచించిన ముఖ్యమంత్రి
- చిహ్నంలో చార్మినార్, కాకతీయ తోరణం వంటి రాచరిక ముద్రను తొలగించాలని సూచన
- ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమం ప్రతిబింబించేలా ఉండాలని భావిస్తున్న సీఎం



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేశారు. ఎంపిక చేసిన దానిలో కొన్ని మార్పులను సూచించారు. గతంలో చిహ్నంలో చార్మినార్, కాకతీయ తోరణం ఉన్నాయి. అయితే రాచరికపు ముద్రకు బదులు ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమం ప్రతిబింబించేలా ఉండాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ మేరకు రూపొందే చిహ్నాన్ని... జూన్ 2న ఆవిష్కరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం తుది మెరుగులు దిద్దుకుంటోంది. ప్రముఖ చిత్రకారుడు రుద్ర రాజేశం ఈ చిహ్నాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నేతృత్వంలోని బృందంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. దాదాపు 12 నమూనాలు రూపొందించగా... వాటిలోనే ఒక దానిని సీఎం రేవంత్ రెడ్డి ఖరారు చేశారు.


# సిద్ధాంతాలు భిన్నమైనా నటులను కలిశాను: ప్రధాని మోడీ వెల్లడి



**ఢిల్లీ:** సినీ కళాకారులకు భిన్నమైన సైద్ధాంతిక భావనలు ఉండి ఉండవచ్చునని, అయినప్పటికీ వారితో తాను జరిపిన భేటీల గురించి ప్రధాని నరేంద్ర మోడీ 'ఐఎఎన్ఎస్' ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రపంచ చిత్రపటంపై భారత్‌ను నిలపగల సినిమా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని తాను వాంఛించానని ప్రధాని మోడీ తెలిపారు. 'ప్రధాని పదవిని అధిష్ఠించిన తరువాత పెక్కు వర్క్‌షాప్‌లు నిర్వహించాను. 2015, 2016 ప్రాంతంలో స్టార్టప్‌లతోను, క్రీడాకారులతోను వర్క్‌షాప్‌లు జరిపాను. కేవలం ఇది కాదు. చలనచిత్ర రంగానికి చెందినవారితోనూ సమావేశాలు జరిపాను' అని మోడీ తెలియజేశారు. చలనచిత్ర రంగ సభ్యుల సిద్ధాంతాల గురించి తనకు తెలుసునని, వారి ఆలోచన సరళులు తనకు, బిజెపికి చెందినవారికి భిన్నంగా ఉంటాయని, అయినప్పటికీ సినిమా ద్వారా ప్రపంచంలో వృద్ధి చెందుతున్న శక్తిగా దేశాన్ని నిలబెట్టేందుకు వారితో సహకరించానని మోడీ తెలిపారు. గేమింగ్ రంగం గురించి కూడా ప్రస్తావించిన ప్రధాని మోడీ క్రితం నెల టాప్ యువ గేమర్లు కొందరిని కలుసుకున్నానని చెప్పారు. మన కోసం భారీ గేమింగ్ మార్కెట్ వేచి చూస్తున్నదని ఆయన తెలిపారు.

# మోదీ మరోసారి ప్రధాని కాబోరు... ఇది నా గ్యారెంటీ: రాహుల్ గాంధీ

- మోదీ తనను తాను నిజమైన దేశభక్తుడిగా ప్రకటించుకుంటున్నారని ఎద్దేవా
- సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు తనను భగవంతుడు పంపించాడని చెబుతున్నారని విమర్శ
- ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నిపథ్‌ను తొలగిస్తామన్న రాహుల్ గాంధీ



**ఢిల్లీ:** నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కాబోరని... ఇది తన గ్యారెంటీ అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్‌లో ఆయన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధాని మోదీ తనను తాను

మిగతా 2లో

# పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామన్నారు : కేజ్రీవాల్



ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల అనంతరం పంజాబ్‌లోని భగవంత్ మాన్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా బెదరించారని, దేశం నియంతృత్వంలో ఉందని ఇది సూచిస్తోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ సోమవారం ఆరోపించారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఆదివారం లూధియానాలో ఒక ఎన్నికల ర్యాలీలో

మిగతా 2లో

# కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా



న్యూఢిల్లీ: లిక్కర్ స్కామ్ కేసులో కవిత బెయిల్ పిటిషన్ రేపటికి (మే 28కి) వాయిదా పడింది. న్యాయమూర్తి స్వర్ణకాంత్ శర్మ విచారణ చేపట్టనున్నారు. సిబిఐ, ఈడి దాఖలు చేసిన కేసుల్లో బెయిల్ పిటిషన్లపై రేపు విచారణ జరుగనున్నది. దర్యాప్తు సంస్థలు కవిత అరెస్టులో చట్టాన్ని ఉల్లంఘించాయని ఆరోపించారు. సిబిఐ రేపు కూడా వాదనలు వినిపించనున్నది. ఇప్పటికే సిబిఐ, ఈడి కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయి. కాగా విచారణ రేపు మధ్యాహ్నానికి వాయిదా పడింది. కవిత తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి పలు కీలక విషయాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కవితపై చర్యలు తీసుకోబోమంటూ మొదట్లో ఈడి సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్ ఇచ్చిందని, కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే ఈడి సుప్రీంకోర్టుకు లేఖ రాసిందిని తెలిపారు. కవిత జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే ఆమెను ప్రశ్నించాలంటూ సిబిఐ పిటిషన్ వేసిందన్నారు. పిటిషన్ ను కోర్టు అంగీకరించగా, కవితకు మాత్రం సమాచారం ఇవ్వలేదన్నారు. కనీసం అరెస్టు వారెంటు కూడా లేకుండానే సిబిఐ కవితను అరెస్టు చేసిందని వివరించారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ వద్ద అభ్యర్థులను పలకరిస్తూ సందడి చేసిన బీజేపీ నాయకులు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే27:** ఖమ్మం,నల్గొండ,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులకు గుర్తులు చూపించి ఆప్యాయంగా పలకరిస్తూ సందడి చేసిన బీజేపీ నాయకులు.పట్టభద్రుల ఓటునీ నియోగించుకుంటున్న ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్,జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ధర్మాల ఉపేందర్,మండల కోలకపంగు మల్సూర్ మల్లారెడ్డి,భద్రం,గుండా గోవర్ధన్,బిక్షం,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- మరిపెడ ఎస్సై తహెర్ బాబా**

**- అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత**



**తొలి అక్షరం/మరిపెడ,మే27:** మరిపెడ మండలం మూలమరితండ వాసి పాలేరు వాగు నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను కానిస్టేబుల్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు ఎస్సై తహర్ బాబా తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు తప్పవని తెలిపారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ వద్ద అభ్యర్థులను పలకరిస్తూ సందడి చేసిన పైనంపల్లి వాసులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే27:** నల్గొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం కాంగ్రెస్ మండల నాయకులు షేక్ మల్సూర్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పోలింగ్ బూత్ సమీపంలో ఓటు వేయటానికి వచ్చిన పట్టభద్రులతో సేవ చేసే నాయకుడికి ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ రవి,ధరావత్ బాలు, వాంకుడోత్ నగేష్,రంగు కరుణాకర్,మూరపాక వెంకటేష్,షేక్ హుస్సేన్,కుంభం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారు

**- పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎదుదోట్ల జితేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/పర్వతగిరి,మే27:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారని పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎదుదోట్ల జితేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ..వరంగల్ - ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ మంత్రివర్యులు నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ పర్వతగిరి మండల,వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కమిటీల అధ్యక్ష,కార్యదర్శులకు, ఎంపిపి, ఎంపీటీసీలకు సోసైటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ లకు ఈ ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకుని బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా నిలిచిన మేధావులకు,ఉద్యోగులకు,నిరుద్యోగులకు, విద్యార్థులకు, యువతకు ప్రత్యేకమైన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ పి.ప్రావీణ్య



**తొలి అక్షరం/వరంగల్,మే27:** వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.అనంతరం కలెక్టర్, మాట్లాడుతూ....పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నదని ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని,గ్రాడ్యుయేట్ ఓటర్లు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు అందుకున్న బంధనకంటి ద్రోణాచారి



**తొలిఅక్షరం/మిర్యాలగూడ,మే27:** హైదరాబాద్‌లోని బాగ్లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కళాకేంద్రంలో ఈనెల 26న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ న్యూఢిల్లీ,ఫౌండర్ అండ్ చైర్మన్ విశ్వనాధుల పుష్పగిరి ఆధ్వర్యంలో విశ్వకర్మ సమాజంలో రాణిస్తున్న కవులకు,సాహిత్య కళాకారులకు, పురోహితులకు వివిధ రంగాల్లో రాణిస్తున్నట్టి విశ్వకర్మ జాతికి చెందిన ప్రముఖులను గుర్తించి 55 మందికి అవార్డులు వచ్చాయి.మిర్యాలగూడ మండలం గోగువారి గూడెంకి చెందిన ప్రముఖ పురోహితుడు, గ్రామీణ వైద్యులు బంధనకంటి ద్రోణాచారి ని అవార్డు వరించింది. ఈ కార్యక్రమంలో గాయత్రి పీఠాధిపతి కాత్యానేంద్ర యాదాద్రి ఆలయ స్థపతి,పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆనంద వేలు చారి,బిజెపి సీనియర్ లీడర్ విశ్వకర్మ ముద్దుబిడ్డ తల్లోజు ఆచారి,చర్లపల్లి డిప్యూటీ సూపర్డెంట్,జిహెచ్ఎంసి అడిషనల్ జాయింట్ కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, బలగం సత్యనారాయణ,ప్రముఖ సాహిత్య కళాకారి ని దాసోజు లలిత,రాజస్థాన్,కర్ణాటక,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ చెందిన వివిధ రంగాల విశ్వకర్మ ప్రముఖులు పాల్గొన్నారు.అతని సోదరుడు బంధన కంటి కృష్ణమాచారి హర్ష వ్యక్తం చేశారు.అవార్డు గ్రహీత ద్రోణాచారి మాట్లాడుతూ...అవార్డు తో తనపై మరింత బాధ్యత పెంచిందని ఇకపై మరిన్ని సేవలు కొనసాగిస్తానని తెలియజేశారు.

# ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక


**- మండల వ్యాప్తంగా 64 శాతం పోలింగ్ 883 మంది పోలింగ్ కు దూరం**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే27:** ఖమ్మం,వరంగల్,నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక మండల పరిధిలోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసింది.అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 2468 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ కేంద్రంలో 388 పోలింగ్ బూత్ లో 791 ఓట్లు పోలుకాక 389 పోలింగ్ బూత్ లో 794 మంది ఓటర్లు ఓటు వేయగా రెండు బూతులు కలిపి 1585 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.883 మంది ఓటింగ్ కు దూరంగా ఉన్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు.ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు పటిష్ట, బందోబస్తు ఏర్పాటుచేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేశారు.పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్సీ తాత మధుసూదన్,ఖమ్మం ఆర్డీవో గణేష్,ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి,సిఐ రాజిరెడ్డి,తాహసిల్దార్ రామకృష్ణ,ఎంపీడీవో శేషాద్రి, స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే27:** కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి శివారు రూపుల తండాలో చోటుచేసుకుంది.పోలీస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కౌసల్యదేవిపల్లి శివారు రూపుల తండాకు చెందిన బానోతు సురేష్ తండ్రి బద్రు (27) నెలకుదురు మండలం పంజర గ్రామానికి చెందిన విజయ అనే మహిళతో వివాహమైంది. వివాహమైన సంవత్సరానికి ఓ పాప పుట్టింది.అనంతరం ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడి ఇద్దరు వేర్వేరుగా ఉంటున్నారు.ఇద్దరు మధ్య పెద్దమనుషులు సయోధ్య కుదిర్చిన కుదరలేదు.దీంతో మనస్థాపానికి గురైన సురేష్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య ఆత్మహత్య చేసుకోగా తండలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## యు టాక్స్ పై మాట్లాడిన మంత్రి మిగతా టాక్స్ లపై ఎందుకు స్పందించలేదు?

**- 19 ప్రశ్నల్లో ఒక్కదానికే సమాధానమా?**

**- వ్యక్తిగతంగా విమర్శిస్తే ఊరుకోను**

**- పైరవీతో పదవులు కాంగ్రెస్ సంస్కృతి**

**- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే27:** కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతిపై తాను 19 ప్రశ్నలతో సీఎం రేవంత్ కు లేఖ రాస్తే,ఒక్క ప్రశ్నకైనా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పడం సంతోషంగా ఉందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తాను మాట్లాడిన మాటలకు మంత్రి వ్యక్తిగత విమర్శ చేస్తున్నారని, దీన్ని ఖండిస్తున్నానని ఆయన అన్నారు. తాను పైరవీ చేసి బీజేఎల్పీ పదవి తెచ్చుకున్నానని చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. పైరవీ లతో పదవులిచ్చేందుకు ఇది బిజెపి అని, కాంగ్రెస్ కాదని అన్నారు. బీజేఎల్పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్ పై మాట్లాడినప్పుడు స్పందించని ఉత్తమ్ కుమార్ రెడ్డి యు ట్యాక్స్ పై మాట్లాడినప్పుడు మాత్రం స్పందించారంటే అవినీతి ఎంత జరిగిందో అర్థం అవుతుంద న్నారు. బీజేపీ లో అందరి సమన్వయంతోనే బీజేఎల్పీ నేతగా అవకా శం కల్పించారని పేర్కొన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి ఎలా తెచ్చుకున్నారో తనకు తెలుసునని అన్నారు.తాను మంత్రితో కలిసి పదేళ్లు పని చేశానని గుర్తు చేశారు. ధాన్యం కొనుగో ళ్లలో జరిగిన అవినీతి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోందని అన్నారు. ఏప్రిల్ 18న జలసౌధలో మిల్లర్ల తో జరిగిన చర్చల వివరాలను ఎందుకు బయట పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. బకాయిలు ఉన్న రైస్ మిలర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు.తరుగు పై మంత్రి ఏనాడైనా క్షేత్ర స్థాయిలో ఎపుడైనా పరిశీలించారా? అని ప్రశ్నించారు.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 4 కంపెనీలకు అప్పజెప్పారని పేర్కొన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఇచ్చిన గడువు మే 15 న ముగిసినా కాంట్రాక్టర్లకు మరో నాలుగు నెలలు అదనపు సమయం ఇవ్వడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. 90 రోజుల్లో ధాన్యం లిఫ్ట్ చేయని కాంట్రాక్టర్ల మీద చర్యలు ఏమైనా తీసుకుంటారా అని ప్రశ్నించారు.రైస్ మిల్లర్లను భయపెట్టి వంద రూపాయల బాండ్ పేపర్ మీద సంతకాలు పెట్టించుకున్నది వాస్తవం కాదా? అని బాండ్ పేపర్ ను చూపిస్తూ ప్రశ్నించారు.

**మంత్రి ఉత్తమ్ కు అల్టిమేటం:** తాను రాజకీయంగా విభేదిస్తే మంత్రి ఉత్తమ్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.తాను కూడా వ్యక్తిగత విమర్శకు దిగితే ఆయన తట్టుకోలేరని అన్నారు. వేలెత్తి చూపిస్తూ చేసే మీ తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడ రన్నారు. సివిల్ సప్లై శాఖలో జరిగిన అవినీతి పై సిట్టింగ్ జడ్జితో తో విచారణ కు కానీ, సీబీఐ కి కానీ అప్పజెప్పాలని డిమాండ్ చేశారు.ఈ అవినీతి పై కేంద్రానికి లేఖ రాయనున్నట్లు స్పష్టం చేశారు.

## మోడీ 5 స్టార్ హొటల్ బిల్లు మేమే చెల్లిస్తాం: కర్నాటక మంత్రి




**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ పులుల పరిరక్షణ సంస్థ(ఎన్‌టిసిఎ) నిర్వహించిన ప్రాజెక్ట్ టైగర్ 50వ వార్షికోత్సవంలో పాల్గొనేందుకు గత ఏడాది ఏప్రిల్‌లో మైసూరు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ బస చేసిన ఫైవ్ స్టార్ హొటల్ బిల్లు బకాయిలు రూ. 80 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని కర్నాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే సోమవారం వెల్లడించారు. రాడిసన్ బ్లూ హొటల్‌కు చెల్లించాల్సిన బిల్లులను గురించి ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకరులకు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కర్నాటకలో ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్న సమయంలో ఎన్‌టిసిఎ ఆధ్వర్యంలో ఆ కార్యక్రమం జరిగిందని ఆయన చెప్పారు.ఆ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనలేదని ఆయన తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని మోడీ బస చేసిన హొటల్ బిల్లును చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు రూ. 33 కోట్లు ఖర్చు కాగా ఎన్‌టిసిఎ రూ. 3 కోట్లు మాత్రమే చెల్లించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంలో ఎన్‌టిసిఎకి రాష్ట్ర అటవీ శాఖ అధికారులు సహాయపడ్డారని, అయితే బిల్లులను చెల్లించాల్సిందిగా ఆ హొటల్ అటవీ శాఖకు లేఖ రాసిందని, ఈ గందరగోళానికి తెరదింపేందుకు తామే ఆ బిల్లులను చెల్లిస్తామని మంత్రి వివరించారు.

## మండల కేంద్రంలో ప్రశాంతంగా పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నిక

**- మండల వ్యాప్తంగా 74 శాతం**


**తొలి అక్షరం/నరసింహులపేట,మే27:** ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల మండల పరిధిలోని మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రశాంతంగా ముగిసింది అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాటు చేశారు.మండల వ్యాప్తంగా మొత్తం1177 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ కేంద్రంలో 165పోలింగ్ బూత్ లో 613 ఓట్లు పోలుకాక 460 పోలింగ్ అయ్యాయి రెండవ బూత్ లో562మంది ఓటర్లు ఉండగా పోలైన ఓట్లు 416 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.876 మంది ఓటింగ్ వేశారు మండల కేంద్రంలో 74శాతం పోలింగ్అయినట్లు అధికారులు తెలిపారు.దూర ప్రాంతాల్లో ఉన్న పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కు ఉన్నారు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు పటిష్ట, బందోబస్తు ఏర్పాటుచేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు కృచేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ నాగరాజు ఎంపీడీవో శ్రీనివాస్ స్థానిక ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా ఎస్సై సతీష్ ఏఅలాంటి అవాంఛను జరగకుండా భద్రత ఏర్పాటు చేసి గొడవలు జరగకుండా చూశారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ వద్ద అభ్యర్థులను పలకరిస్తూ సందడి చేసిన బీజేపీ నాయకులు




**తొలి అక్షరం/నర్సింహులపేట,మే27:** ఖమ్మం,నల్గొండ,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులకు గుర్తులు చూపించి ఆప్యాయంగా పలకరిస్తు బీజేపీ నాయకులు.ఓటు నీ నియోగించుకుంటున్న ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు కర్ణాకర్ మాట్లాడు తూ.. ఈసారి ప్రభుత్వంలో బీజేపీ వస్తుందని ఎమ్మెల్సీ అభ్యర్థినీ భారీ మెజార్టీతో గెలుస్తాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే27:** అర్హులైన,ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్లు కేటాయించాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,దివ్యాంగుల పునరావాస అభివృద్ధి సంస్థ ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల సంస్థ నాయకుడు సట్టి సాయన్న మాట్లాడుతూ... నిరుపేదలైన ఎందరో అద్దె ఇళ్ళల్లో జీవనం గడుపుతున్నారని,చాలీ చాలని ఆదాయంతో బతుకు ఈడుస్తున్నారని అన్నారు.పేదల్లో అర్హులను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలని అన్నారు.

# అగ్నిప్రమాదాలు.. మంటల్లో కలుస్తున్న ప్రాణాలు.. బాధ్యులెవరు?



**ఢిల్లీ:** ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత మేల్కునేవారిని "చేతులు కాలాక ఆకులు పట్టుకున్నచందంగా" అంటూ విమర్శిస్తూ ఉంటాం. నవజాత శిశువులు సహా పదుల సంఖ్యలో ప్రజల ప్రాణాలు బలితీసుకుంటున్న అగ్నిప్రమాదాలను చూశాక.. ఈ సామెత కూడా పనికిరాదు అనిపిస్తోంది. ఒక ప్రమాదం జరిగి, కొందరి ప్రాణాలు బలిగొన్న తర్వాత స్థానిక ప్రభుత్వ యంత్రాంగాలు కొన్నాళ్లపాటు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ షరా మామూలే అన్నట్టుగా వ్యవహరించడం చూస్తూనే ఉన్నాం. అగ్నిప్రమాదాలు.. మంటల్లో కలుస్తున్న ప్రాణాలు.. బాధ్యులెవరు? లోపం ఎక్కడ?

ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత మేల్కునేవారిని "చేతులు కాలాక ఆకులు పట్టుకున్నచందంగా" అంటూ విమర్శిస్తూ ఉంటాం. నవజాత శిశువులు సహా పదుల సంఖ్యలో ప్రజల ప్రాణాలు బలితీసుకుంటున్న అగ్నిప్రమాదాలను చూశాక.. ఈ సామెత కూడా పనికిరాదు అనిపిస్తోంది. ఒక ప్రమాదం జరిగి, కొందరి ప్రాణాలు బలిగొన్న తర్వాత స్థానిక ప్రభుత్వ యంత్రాంగాలు కొన్నాళ్లపాటు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ షరా మామూలే అన్నట్టుగా వ్యవహరించడం చూస్తూనే ఉన్నాం. శని, ఆదివారాల్లో దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాల్లో పసికూనలు సహా 40 మందికి పైగా సజీవ దహనమయ్యారు.గుజరాత్ రాష్ట్రంలో రాజ్‌కోట్ పట్టణంలో టీఆర్పీ గేమింగ్ జోన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలోనే ఏకంగా 33 మంది అగ్నికి ఆహుతవగా, ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారు మరికొందరున్నారు. దేశ రాజధానిలో బెబీ కేర్ సెంటర్‌లో జరిగిన అగ్నిప్రమాదం హృదయవిదారకం. లోకం పోకడ తెలియని పసికందులు ప్రాణాలు కోల్పోయాయి. అగ్నిప్రమాదాల్లో మంటల్లో కాలిపోవడం వల్ల చనిపోయేవారి కంటే అక్కడ దట్టంగా అలుముకున్న పొగ కారణంగా ఊపిరాడక చనిపోయేవారే ఎక్కువ అని గణాంకాలు చెబుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు వాటి నుంచి తప్పించుకునేలా ఏర్పాట్లు లేకపోవడమే ఇందుకు కారణమవుతోంది. 'ఫైర్ సేఫ్టీ' అనుమతులతో పనిలేకుండా దేశంలో ఏదైనా చేయవచ్చని జరుగుతున్న ప్రమాదాలను చూస్తే అర్థమవుతోంది. నిజానికి ఫైర్ సేఫ్టీ అంటే ఏంటి? ఆ నిబంధనలను అమలు చేయాల్సింది ఎవరు? భారత రాజ్యాంగంలోని 243 (%ఔ%)వ అధికరణంలో 12వ షెడ్యూల్ ప్రకారం అగ్నిమాపక విభాగం స్థానిక సంస్థల పరిధిలో ఉంది. అంటే పట్టణాల్లో మున్సిపాలిటీలు, గ్రామాల్లో గ్రామ పంచాయితీలు ఇందుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అంతమాత్రాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత లేదని కాదు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా %-% 2016లో "ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ" పేరుతో మార్గదర్శకాలు రూపొందించింది. వాటిని భవన నిర్మాణం, నిర్వహణ విషయంలో అమలు చేయాల్సి ఉంటుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (%దీ×ూ%) ఈ మార్గదర్శకాలను ప్రచురించింది. అయితే ఇవి తప్పనిసరిగా అమలు చేయాల్సిన ఆదేశాలు కావు, కేవలం సిఫార్సులు మాత్రమే. ఆ సిఫార్సులను స్థానిక సంస్థలు తమ నిబంధనలు, నిమయావళిలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే అవి తప్పనిసరి నిబంధనలుగా మారతాయి.వీటికి తోడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కూడా కొన్ని ఫైర్ సేఫ్టీ నిబంధనలు, కనీస జాగ్రత్తలను ప్రతిపాదించింది. ముఖ్యంగా ఆస్పత్రుల వంటి పబ్లిక్ ప్రదేశాల్లో ఎలాంటి కనీస జాగ్రత్తలు ఉండాలో ఈ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఆ ప్రకారం అగ్నిప్రమాదం జరిగినప్పుడు ప్రత్యేక మార్గం నుంచి ప్రజలను తప్పించి బయటకు తీసుకొచ్చే ఏర్పాటు ఉండాలి. బయటకు కనిపించేలా మెట్లు ఉండాలి. అలాగే ఏదైనా అగ్నిప్రమాదం లేదా మరేదైనా విపత్తు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలి అనే విషయంపై సిబ్బందికి తర్ఫీదునిచ్చేలా తరచుగా డ్రిల్స్ నిర్వహించాలి. సాధారణంగా ఉపయోగించే మెట్లు అగ్నిప్రమాద సమయంలో దట్టమైన పొగతో కమ్ముకుపోతాయి. వాటి ద్వారా కిందికి చేరేలోపే ఊపిరాడక చాలామంది ప్రాణాలు కోల్పోతూ ఉంటారు. విదేశాల్లో లోహంతో చేసిన మెట్లు ( బయటికి కనిపించేలా ఏర్పాటు చేస్తుంటారు. మంటలు, పొగలు వ్యాపించినప్పుడు ఈ మెట్లను వినియోగించడం ద్వారా పొగలో ఉక్కిరిబిక్కిరయ్యే పరిస్థితి నుంచి తప్పించుకోవచ్చు.కానీ ఇలాంటి ఏర్పాట్లు లేకుండా నిర్మాణాలు జరుపుకుంటున్న భవంతులు అనేకం ఉన్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అధ్యయనం ప్రకారం భవంతుల నిర్మాణంలో సరైన ప్రణాళిక లేకపోవడం, నిబంధనలను సరిగా అమలు చేయకపోవడమే అగ్నిప్రమాదాలకు, వాటి కారణంగా సంభవిస్తున్న మరణాలకు కారణాలవుతున్నాయి. అక్రమంగా వెలుస్తున్న కాలనీలు, ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా వాటిని చూసీచూడనట్టుగా వదిలేస్తున్న ప్రభుత్వ యంత్రాంగాలు కూడా మరో కారణంగా చెప్పుకోవచ్చు. హైదరాబాద్ వంటి నగరాల్లో చెరువులు, వర్షపు నీటి నాళాలను ఆక్రమించి అడ్డగోలుగా కట్టిన అక్రమ నిర్మాణాలకు ఆ తర్వాత బిల్డింగ్ రెగ్యులరైజేషన్ పేరుతో పెనాల్టీలు వసూలు చేసి అధికారిక ముద్ర వేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. మొత్తంగా శరవేగంగా పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామాల నుంచి పెరుగుతున్న వలసలు.. ఈ క్రమంలో ప్రణాళిక అన్నది లేకుండా విస్తరిస్తున్న నగరాలు వెరసి అగ్నిప్రమాదాలు లేదంటే చిన్నపాటి వర్షాలకే నీటమునిగే పరిస్థితులకు కారణాలుగా మారుతున్నాయి. దేశంలో జరుగుతున్న అగ్నిప్రమాదాలు కొత్త విషయమేమీ కాదు. గతంలోనూ అనేక ప్రమాదాలు ఎంతో మందిని బలి తీసుకున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (%చీజ=దీ%) గణాంకాల ప్రకారం గత రెండేళ్లలో 3,375 అగ్నిప్రమాద ఘటనలు నమోదయ్యాయి. పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన ఘటనలే ఈ రికార్డుల్లోకి చేరతాయన్నది గమనార్హం. 2019లో జరిగిన అగ్నిప్రమాదాల్లో వాణిజ్య భవనాల్లో జరిగినవాటిలో 330 మంది ప్రాణాలు కోల్పోగా, నివాస భవనాల్లో జరిగిన ప్రమాదాల్లో 6,329 మంది చనిపోయారు. రాష్ట్రాలవారీగా గణాంకాలను విశ్లేషిస్తే.. దేశంలో నమోదయ్యే అగ్నిప్రమాద మరణాల్లో 30 శాతం మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లోనే సంభవిస్తున్నాయి. అలాగే అత్యధిక అగ్నిప్రమాదాలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్, గ్యాస్ సిలిండర్ పేలుళ్లతో పాటు మానవ నిర్లక్ష్యం కారణమవుతున్నాయి.అగ్నిప్రమాదం సంభవించగానే అక్కడున్నవారంతా గందరగోళానికి, తీవ్రమైన ఆందోళనకు గురవుతారు. ఫలితంగా రెస్క్యూ ఆపరేషన్ కూడా కష్టతరంగా మారుతుంది. వీలైనంత సంయమనం పాటిస్తూ.. రెస్క్యూ సిబ్బంది సూచనలు అమలు చేయాలి.ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లను ఎలా ఉపయోగించాలన్నది ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఉండడం మంచిది. అలాగే ఎక్కడైనా మంటలు చెలరేగినట్టు గుర్తించిన వెంటనే ఫైర్ అలార్మ్ యాక్టివేట్ చేయడం కూడా తెలుసుకుని ఉండాలి.మంటల సమయంలో తమ విలువైన వస్తువులను కాపాడుకోవాలన్న తాపత్రయంలో తమ ప్రాణాలు కోల్పోతూ ఉంటారు. అగ్నిప్రమాదం సంభవిస్తే ముందు ప్రాణాలు ముఖ్యం, ఆస్తులు కాదు అన్న స్పృహతో వ్యవహరించాలి.ఇంట్లో మంటలకు ఆస్కారం కల్గించే పదార్థాలు, చెత్త లేకుండా చూసుకోవాలి. సాధారణంగా అవే మంటల తీవ్రతను పెంచి, క్షణాల్లో శరవేగంగా మంటలు వ్యాప్తి చెందడానికి దోహదం చేస్తాయి.మంటలు, పొగలు వ్యాపించిన సమయంలో ఎట్టిపరిస్థితుల్లో లిఫ్ట్ జోలికి వెళ్లకుండా మెట్ల మార్గం ద్వారానే కిందికి వచ్చేందుకు ప్రయత్నించాలి. అగ్నిప్రమాదం జరిగిన చోట జనం ఎగబడి చూస్తూ అగ్నిమాపక సిబ్బందికి అడ్డుతగులుతూ ఉంటారు. ఇది సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తుంది.పొగ అలుముకున్న చోట నిలబడడం కంటే భూమ్మీద పడుకున్నట్టయితే పొగ ప్రభావం తక్కువగా ఉంటుంది. ఊపిరి తీసుకోడానికి కొంతైనా ఆస్కారం ఉంటుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగితే.. నీటిని ఉపయోగించకూడదు. బహుళ అంతస్తుల నివాస భవనాల్లో తరచుగా ఫైర్ అలారం, స్మోక్ డిటెక్టర్ల పనితీరును తనిఖీ చేస్తుండాలి. అలాగే తగినంత నీటి నిల్వ ఉండేలా చూసుకోవాలి. అలాగే భవంతిలో ఉండే అందరికీ సూచనలు ఇచ్చేందుకు వీలుగా పబ్లిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలి.జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిబంధనలు రూపొందించి అమలు చేయడంలో ఏకరూపత లేకపోవడం ఒక పెద్ద సవాలుగా మారుతోంది. కొన్ని రాష్ట్రాలు ఆ నిబంధనలను అమలు చేస్తుంటే, మరికొన్ని రాష్ట్రాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. లేదంటే రాజకీయ కారణాలతో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయి. దీంతో పాటు ఫైర్ సర్వీసెస్ విభాగానికి ఆధునిక పరికరాల సరఫరా లేకపోవడం కూడా అగ్నిప్రమాదాల సమయంలో రెస్క్యూ ఆపరేషన్లపై ప్రభావాన్ని చూపుతున్నాయి. కేవలం నీటిని వెదజల్లడం మినహా వేగంగా మంటలను ఆర్పే ఇతర ఆధునిక పద్ధతులపై అవగాహన, శిక్షణ కూడా దేశంలోని చాలా ఫైర్ సర్వీసెస్ విభాగాల్లో లేవు. వీటన్నింటికీ తోడు.. భవన నిర్మాణాలకు ఇచ్చే అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం మరో పెద్ద కారణం. నిజానికి ఫైర్ సర్వీసెస్ విభాగం నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) ఉంటే తప్ప భవన నిర్మాణానికి తదుపరి అనుమతులు ఇవ్వకూడదు. కానీ %చీూజ% ఉన్నా, లేకున్నా అడిగిన లంచం ఇస్తే చాలు అనుమతులు మంజూరైపోతున్నాయి. వీటన్నింటికీ తోడు ఫైర్ సేఫ్టీ ఆడిట్ అన్నది ఎక్కడా జరగడం లేదు.కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేసేవారు, ఆ మేరకు ఫైర్ సేఫ్టీ విషయంపై దృష్టి పెట్టడం లేదు. అది అదనపు ఖర్చుగా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ ప్రమాదం జరిగిన తర్వాత యావత్ వ్యాపార సామ్రాజ్యమే కుప్పకూలిపోయేంత ఆస్తి, ప్రాణ, పరువు నష్టాలకు గురవుతున్నారు. రాజ్‌కోట్ గేమింగ్ జోన్‌లో జరిగిన అగ్నిప్రమాదం ఘటనే ఇందుకు తాజా ఉదాహరణ. గేమింగ్ జోన్ యాజమాన్యం నిబంధనలు పాటించలేదు. స్వయంగా ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేసుకోలేదు. పైగా చిన్న నిప్పు రవ్వ తగిలితే చాలు పెద్ద ప్రమాదాన్ని సృష్టించగల పెట్రోల్, డీజిల్ నిల్వ చేసి పెట్టుకున్నారు. టైర్లు, చెక్కతో చేసిన ఫర్నిచర్ ఎక్కువగా ఉండే గేమింగ్ జోన్ భవనాలను సిమెంట్, కాంక్రీట్‌తో నిర్మించకుండా చెక్క, పల్చని టిన్ రేకులతో నిర్మించారు. ఇవి కూడా ప్రమాద తీవ్రతను మరింత పెంచేందుకు, మంటలు శరవేగంగా వ్యాప్తి చెందేందుకు దోహదపడ్డాయి. వీటన్నింటికీ తోడు గేమింగ్ జోన్లోకి ప్రవేశించడానికి, బయటకు వచ్చేందుకు కూడా ఒకే మార్గం ఉంది. సాధారణంగా ఎంట్రీ, ఎగ్జిట్ వేర్వేరుగా ఉండాలి. వాటికి అదనంగా ఫైర్ ఎగ్జిట్ కూడా ఉండాలి. ఇవేవీ లేకపోవడం వల్ల గేమింగ్ జోన్లోకి వెళ్లినవారు ప్రమాదం సంభించినప్పుడు బయటకు రాలేక, లోపల ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోయారు.ఒక దుర్ఘటన జరిగిన తర్వాత మేల్కొని కొన్నాళ్లు హడావుడి చేస్తున్న ప్రభుత్వాలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా ఫైర్ సేఫ్టీ నిబంధనలు కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పైగా ప్రభుత్వంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం తీసుకొస్తూ.. అనుమతులు, %చీూజ%ల విషయంలో అవినీతికి ఆస్కారం లేకుండా చేయాలి. జాతీయస్థాయిలో రూపొందించిన మార్గదర్శకాలు, సిఫార్సుల ప్రకారం ప్రతి రాష్ట్రం, స్థానిక యంత్రాంగం నియమ, నిబంధనలు రూపొందించాలి. వాటిని కఠినంగా అమలు చేయాలి. బాధ్యులైన అధికారులను కఠినంగా శిక్షించేలా చట్టాల్లో తగిన సవరణలు తీసుకురావాల్సిన అవసరం కూడా ఉంది. అప్పుడే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నిర్లక్ష్యానికి తగిన మందు వేయవచ్చు.

# హస్తినలో ఆ రోజు ఏం జరగనుంది.. దిగ్గజ నేతల సమావేశం.. వారికే ఆహ్వానం..




ఢిల్లీ: దేశంలో లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ తరువాత ఇండియా కూటమి నేతలు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దాదాపు అన్ని రాష్ట్రాల ముఖ్యనేతలు హాజరుకానున్నారు. దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే 6 దశల్లో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. అయితే జూన్ 1న పలు రాష్ట్రాల్లో మొత్తం 57 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుంది. జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి.దేశంలో లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ తరువాత ఇండియా కూటమి నేతలు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దాదాపు అన్ని రాష్ట్రాల ముఖ్యనేతలు హాజరుకానున్నారు. దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే 6 దశల్లో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. అయితే జూన్ 1న పలు రాష్ట్రాల్లో మొత్తం 57 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుంది. జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమికి సంబంధించిన ముఖ్యనేతలు ఢిల్లీలో సమావేశం కానున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా దేశంలోని 28 విపక్ష పార్టీలతో కలిసి ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూషన్ అలియన్స్ పేరుతో కూటమిగా ఏర్పడింది.ఈ కూటమి జూన్ 1న ఇటు తుదిదశ పోలింగ్ జరుగుతుండగా అదే రోజు శనివారం మధ్యాహ్నం లేదా సాయంత్రం ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో సోనియా, రాహుల్ గాంధీల సమక్షంలో ఈ సమావేశం జరగనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్, సామాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ తో పాటు ఇతర ముఖ్య నేతలకు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. అలాగే ఇండియా కూటమిలోని అన్ని భాగస్వామ్య పార్టీలకు ఆహ్వానం పంపడం, పైగా ఫలితాలకు నాలుగు రోజుల ముందు ఈ సమావేశం ఏర్పాటు చేయడంపై దేశ వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది.జూన్ 1న ఈ సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ గడువు జూన్ 2న ముగియనుంది. కేవలం ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్ కు 20రోజులకు పైగా మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది కోర్టు. ఈ గడువు జూన్ 2తో ముగియడంతో తిరిగి తీహార్ జైలుకు వేళ్లే ఒక రోజు ముందు ఇండియా కూటమి మీటింగ్ జరగనుంది. సీఎం కేజ్రీవాల్ జైలుకు వెళ్లడాన్ని దృష్టిలో పెట్టుకొని కూడా జూన్ 1న ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే కేజ్రీవాల్ మే 27న తన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నారు. అనారోగ్య కారణాల వల్ల మనీలాండరింగ్ కేసులో.. మధ్యంతర బెయిల్ పొడిగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయనున్నారు. గతంలో ఇచ్చిన బెయిల్‌ను మరో 7 రోజులపాటు పొడిగించాలని పిటిషన్ లో పేర్కొన్నారు. సీఎం కేజ్రీవాల్ పిటిషన్ ను స్వీకరించిన అత్యున్నత ధర్మాసనం ఈరోజు విచారించనుంది. ఒక వేళ గడువు పొడిగిస్తే ఎన్నికల ఫలితాలు వచ్చే సమయంలో సీఎం కేజ్రీవాల్ జ్యూడీషియల్ కస్టీడీలో కాకుండా బయట ఉండే అవకాశం ఉంది.ఈ సమావేశంలో విపక్ష కూటమి తీసుకోవల్సిన చర్యలు, లోక్ సభ ఎన్నికల్లో ఆయా పార్టీలు కనబర్చిన పనితీరుపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

ఒకవేళ తమకు ఫలితాలు అనుకూలంగా వస్తే ఎలా ముందుకు సాగాలన్న దానిపై కూడా ఈ మీటింగ్ లో చర్చించనున్నారు. ఈ సమావేశం జరిగేందుకు సిద్ధమైన తరుణంలోనే కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమిని ప్రతిపక్షాల ఇండియా కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన భావనను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. 'ఆరు విడుతల పోలింగ్ పూర్తి అయింది. 486 స్థానాలకు పోలింగ్ ముగిసింది. పదవి నుంచి దిగిపోయే ప్రధాని రిటైర్‌మెంట్ ప్రణాళికలు రచించుకుంటున్నారు అంటూ స్పందించారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ పూర్తిగా పతనం అయిందన్నారు. దక్షిణ భారతదేశంలోనే కాకుండా.. ఉత్తర, పశ్చిమ, తూర్పు భారతంలో కూడా బీజేపీ బలం సంగానికి పడిపోయిందని వ్యాఖ్యానించారు జైరాం రమేష్.

# బెంగాల్‌లో రెమల్ తుఫాన్ బీభత్సం.. జన జీవితం అస్తవ్యస్తం..





**బెంగాల్:** భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా బెంగాల్‌లో విధ్వంసం జరిగింది. చాలా చెట్లు విరిగిపోయాయి. నిరంతర వర్షాల కారణంగా నగరంలో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరుతో నిండిపోయాయి. తుఫాను సహాయ చర్యల్లో నిమగ్నమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బలగాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి. సాగర్ బైపాస్ రోడ్డు సమీపంలో కూలిన చెట్టును వర్షం మధ్య రోడ్డుపై నుంచి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం తొలగించి ట్రాఫిక్‌ను అదుపు చేసింది. రెమాల్ తుఫాను పశ్చిమ బెంగాల్‌ను తాకింది. దీంతో కోల్‌కతా సహా బెంగాల్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎక్కడ చూసినా తుఫాను బీభత్సం కనిపిస్తోంది. దీని ప్రభావంతో పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్, నదియా, బంకురా, తూర్పు బుర్ద్వాన్, తూర్పు మేదినీపూర్, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాలు, కోల్‌కతా, బిధాన్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలీపూర్, సాగర్ ఐలాండ్, కాళీఘాట్‌లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది.

భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా బెంగాల్‌లో విధ్వంసం జరిగింది. చాలా చెట్లు విరిగిపోయాయి. నిరంతర వర్షాల కారణంగా నగరంలో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరుతో నిండిపోయాయి. తుఫాను సహాయ చర్యల్లో నిమగ్నమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బలగాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి. సాగర్ బైపాస్ రోడ్డు సమీపంలో కూలిన చెట్టును వర్షం మధ్య రోడ్డుపై నుంచి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం తొలగించి ట్రాఫిక్‌ను అదుపు చేసింది. కోల్‌కతాలోని అలీపూర్‌లో కూడా భారీ వర్షాలు, బలమైన గాలుల మధ్య భారీ వృక్షాలు నేలకూలాయి. %చీణ=ఖీ% బృందం రాత్రి సమయంలో చెట్లను వాటిని నరికి, వర్షం మధ్య వాటిని రహదారి నుంచి తొలగించి రహదారిని శుభ్రం చేసింది.%ఈ ఆలయంలోని 7వ నేలమాళిగ రహస్యం ఏమిటి? ఈ తలుపు ఎందుకు తెరవరంటే

తుపాను ప్రభావం ఎంత? రామల్ తుపాను ప్రభావంతో పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కోల్‌కతాలో రాత్రంతా వర్షం కురుస్తూనే ఉంది. ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. ఈ తుఫాను కారణంగా బెంగాల్‌లోని సుందర్‌బన్‌లో కోల్‌కతా విమానాశ్రయంలో 394 విమానాలు దెబ్బతిన్నాయి. తూర్పు, ఆగ్నేయ రైల్వేలు పలు రైళ్లను రద్దు చేశాయి.సమస్యగా మారిన భారీ వర్షం భారీ వర్షాలు, బలమైన గాలులు సమస్యను పెంచుతున్నాయి. భారీ వర్షాలు, గాలుల కారణంగా రోడ్లన్నీ నీటితో నిండిపోయి పలుచోట్ల చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. వాతావరణ శాఖ ప్రకారం, ప్రమాదకరమైన తుఫాను "రెమల్" పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ దీవులకు తూర్పున 110 కి.మీ దూరంలో ఉత్తర బంగాళాఖాతాన్ని తాకింది. దాదాపు ఉత్తరం వైపుకు వెళ్లి బంగ్లాదేశ్‌లోని సాగర్ దీవులు, ఖేపుపారా, పశ్చిమ బెంగాల్‌ను ఆనుకుని తీరం దాటి.. మరో 3 గంటల్లో మోంగ్లా (బంగ్లాదేశ్) వైపు కదులుతుంది.వర్షం కొనసాగుతుంది పశ్చిమ బెంగాల్‌ను తాకిన తుపాను ప్రభావం సోమవారం వరకు రాష్ట్రంలో కనిపిస్తుంది. దీని కారణంగా భారీ వర్షాలు, బలమైన గాలులు కొనసాగుతాయి. తుపాను ధాటికి ఇప్పటికే అలర్ట్ ప్రకటించి ఏర్పాట్లు చేశారు. ఎన్డీఆర్ఎఫ్‌కు చెందిన 14 బృందాలను రంగంలోకి దించారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించారు.


# ఆసుపత్రి అగ్నిప్రమాదంలో శిశువు మిస్సింగ్.. 17 రోజుల కుమార్తె జాడ కోసం ఆస్పత్రి, పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్న తండ్రి



**ఢిల్లీ:** ఒక కుటుంబం తమ చిన్నారి పాప ఆచూకీ కోసం వెదుకుతుంది. పోలీసు స్టేషన్, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ తమ బిడ్డ ఆచూకీ కోసం వెదుకుతున్నారు. అయితే వీరి పాప ఎక్కడ ఉంది? అసలు బతికి ఉన్నాదా లేక మరణించిందా అనే సమాచారం ఇప్పటి వరకూ లభ్యం కాలేదు. మరోవైపు వివేక్ విహార్ పోలీస్ స్టేషన్ నిందితులు నవీన్ చిచ్చి, డాక్టర్ అశోక్‌లను అరెస్టు చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నారు.ఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. వివేక్ విహార్‌లోని బేబీ కేర్ న్యూ బోర్న్ హాస్పిటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏడుగురు నవజాత శిశువులు మరణించారు. ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం 12 మంది నవజాత శిశువులు ఆసుపత్రిలో చేరారు. ప్రమాదం తర్వాత ఢిల్లీలోని జ్వాలా నగర్‌లో నివసిస్తున్న ఒక కుటుంబం తమ చిన్నారి పాప ఆచూకీ కోసం వెదుకుతుంది. పోలీసు స్టేషన్, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ తమ బిడ్డ ఆచూకీ కోసం వెదుకుతున్నారు. అయితే వీరి పాప ఎక్కడ ఉంది? అసలు బతికి ఉన్నాదా లేక మరణించిందా అనే సమాచారం ఇప్పటి వరకూ లభ్యం కాలేదు.మరోవైపు వివేక్ విహార్ పోలీస్ స్టేషన్ నిందితులు నవీన్ చిచ్చి, డాక్టర్ అశోక్‌లను అరెస్టు చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నారు. శిశు సంరక్షణ కేంద్రం గుర్తింపు గడువు మార్చితో ముగిసిందని నిందితుడు నవీన్ పోలీసుల విచారణలో తెలిపాడు.శనివారం ఉదయం 11 గంటలకు.. మే 25న ఉదయం 11 గంటలకు వివేక్ విహార్‌లోని చైల్డ్ కేర్ సెంటర్‌లో తన బిడ్డను చికిత్స కోసం చేర్చినట్లు బాధితుడి కుటుంబ సభ్యుడు అశోక్ శర్మ తెలిపారు. చైల్డ్ కేర్ వ్యక్తులు మమ్మల్ని 2 గంటలకు కలవడానికి అనుమతించి.. బిడ్డ బాగుందని చెప్పారు. తమకు గతంలో ముగ్గురు పిల్లలు ఉన్నారని ఇందులో గతేడాది ఓ చిన్నారి మృతి చెందింది. ఈ ఏడాది మేజర్ ఆపరేషన్ ద్వారా ఈ పాప పుట్టిందని బాధిత కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా చెప్పారు. .జిల్లా యంత్రాంగం కూడా సమాధానం చెప్పలేదు అలాగే ఢిల్లీలోని ఓ ప్రముఖ ఆసుపత్రి చిన్నారిని శిశు సంరక్షణ కేంద్రానికి రెఫర్ చేసిందని తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత కూడా చిన్నారి జాడ కనిపించలేదు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం సరైన సమాధానం చెప్పలేదని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి ఆందోళనకు గురైన బాధితురాలి కుటుంబ సభ్యులు తమ బిడ్డ కోసం వెతుకులాటలో నిమగ్నమయ్యారు. ఇప్పటి వరకు చిన్నారికి సంబంధించి ఎలాంటి ఆచూకీ లభించలేదు.

ఆసుపత్రి గుర్తింపు మార్చిలోనే ముగిసింది. చైల్డ్ కేర్ సెంటర్ యాక్సిడెంట్ కేసులో వివేక్ విహార్ పోలీస్ స్టేషన్ ఆసుపత్రి యజమాని నవీన్ చిచ్చి, డాక్టర్ ఆకాష్‌లను అరెస్టు చేసినట్లు షాహదారా డీసీపీ సురేంద్ర చౌదరి తెలిపారు. నిందితులపై 304, 308 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నవీన్ చిచీ ఆసుపత్రికి మార్చి 31 వరకు మాత్రమే గుర్తింపు ఉంది. ఆసుపత్రిలో 5 గదులున్నాయి. ఆస్పత్రిలో 13 నుంచి 14 పడకలు ఏర్పాటు చేశారు.నిందితులిద్దరినీ వివేక్ విహార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. విచారణలో నవీన్ ఢిల్లీలోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో శిశు సంరక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ శిశు కేంద్రాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఓంకార్ తమ్ముడు.. ఈసారి 'శివం భజే'




తెలుగు టెలివిజన్ రంగంలో యాంకర్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న ఓంకార్ ఆ తరువాత డైరెక్టర్ గా మారిన విషయం తెలిసిందే. ఇక అతని తమ్ముడు అశ్విన్ బాబు రాజుగారి గది సినిమాలతో మంచి గుర్తింపు అందుకున్నాడు. అనంతరం సోలోగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న అశ్విన్ ఇప్పుడు కొత్త ప్రొడక్షన్ లో సినిమా చేస్తున్నాడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం. 1లో నటుడు అశ్విన్ బాబు ఒక డిఫరెంట్ సినిమా చేస్తున్నాడు. మహేశ్వర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అప్సర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సల్మాన్ ఖాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక సినిమాకు సంబంధించిన టైటిల్ తోనే మేకర్స్ పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసే ప్రయత్నం చేశారు. సీఎంతో ఉపాసన భేటీ 'శివం భజే' అనే టైటిల్ ను ఎనౌన్స్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ అద్భుతమైన టైటిల్ పోస్టర్‌లో శివుని గంభీరమైన చిత్రాన్ని హైలెట్ చేశారు. హీరో ఎత్తైన పర్వతాల నడుమ ఒక వీరుడిగా నిలబడినట్లు కనిపిస్తోంది. ఈ సినిమాలో అశ్విన్ బాబు సరసన దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక మేకర్స్ ఇప్పటికే 80% షూటింగ్‌ను పూర్తి చేశారు. మిగిలిన షూటింగ్ ను వీలైనంత త్వరగా ఫినిష్ చేయాలని అనుకుంటున్నారు. ఇక ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. "అశ్విన్ అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఒక విభిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రం వినోదం, యాక్షన్, ఎమోషన్, థ్రిల్‌ల మేళవింపుతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మా దర్శకుడు అప్సర్ కథ మరియు అరుదైన స్క్రీన్‌ప్లేపై నమ్మకంతో ఉన్నాము.

సినిమాలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉన్నాయి. అదే గ్లామర్ డోస్ మా మొదటి ప్రొడక్షన్ వెంచర్‌లో మా హీరో అశ్విన్, ప్రతిభావంతులైన అర్బాజ్ ఖాన్, తమిళ నటుడు సాయి ధీనా హైపర్ ఆదితో కలిసి పని చేస్తున్నందుకు హ్యాపీగా ఉంది. అలాగే చాలా మంది ప్రతిభావంతులైన నటీనటులు సాంకేతిక నిపుణులు మా చిత్రంలో భాగమయ్యారు. ప్రస్తుతం షూటింగ్ చివరి షెడ్యూల్‌లను పూర్తి చేసే పనిలో ఉన్నాం. ఇక 'శివం భజే'ని గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాము.. అని నిర్మాత అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ.. ప్రేక్షకులను అలరించేలా కమర్షియల్ అంశాలతో కూడిన విభిన్నమైన కథ ఇది. మా హీరో అశ్విన్‌బాబు, అర్బాజ్ ఖాన్‌తో కలిసి నిర్మాత మహేశ్వర్ రెడ్డి గారి గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సినిమా చేయడం అద్భుతమైన అనుభూతినిచ్చింది. షూటింగ్ లాస్ట్ లో ఉంది. ఇక 'శివం భజే' అనేది మా సినిమాకు సరైన టైటిల్ అని భావిస్తున్నాం. ఈ చిత్రానికి సంబంధించిన అద్భుతమైన అప్‌డేట్‌లు త్వరలో వెలువడనున్నాయని దర్శకుడు తెలియజేశారు.

# వార్ 2 నెక్స్ట్‌లెవెల్ ప్లానింగ్ ఫిక్స్..!



తర్వాత దేవర సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమా తర్వాత హృతిక్ రోషన్ తో కలిసి వార్ 2 సినిమాలో నటిస్తున్నాడు. యశ్ రాజ్ ఫిలింస్ బ్యానర్ లో అత్యంత భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమా తెరకెక్కుతుంది. అయితే వార్ 2 కోసం కొత్త టెక్నాలజీని వాడుతున్నారని తెలుస్తుంది. వార్ 2 అవుడ్ డోర్ యాక్షన్ ఘట్టాల కోసం బాడీ డబుల్స్ తో షూట్ చేస్తారని తెలుస్తుంది. ముందు బాడీ డబుల్స్ తో తీసి ఆ తర్వాత వి.ఎఫ్.ఎక్స్ ని వాడి హృతిక్ రోషన్, ఎన్.టి.ఆర్ ఫేస్ లను స్వాప్ చేస్తారని తెలుస్తుంది. గోడవపడే ఫ్యాన్స్.. ఎన్టీఆర్ ఇచ్చిన స్ట్రోక్ గుర్తుందా.. కామన్ గా అయితే సినిమాలో భారీ యాక్షన్ సీన్స్ ని డూప్ లతో కానిచ్చేస్తారు. అయితే ఆ టైం లో హీరోలు లొకేషన్స్ లోనే ఉండాల్సి ఉంటుంది. కానీ ఈ కొత్త టెక్నాలజీ వల్ల సెట్ లో హీరోలు లేకుండానే షూట్ చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. సరికొత్త మోషన్ టెక్నాలజీ తో ఈ సీన్స్ చేయబోతున్నారని తెలుస్తుంది. వార్ 2 కోసం హృతిక్ ఆల్రెడీ డేట్స్ ఇచ్చాడు. ప్రస్తుతం హృతిక్ ఈ సినిమా షూటింగ్ లోనే ఉన్నాడు. ఈ సినిమాకు గాను హృతిక్ రోషన్ 55 నుంచి 60 కాల్స్ షీట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ వార్ 2 ని నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ తో చేస్తున్నారని అర్థమవుతుంది. వార్ 2 కోసం తారక్ ఏప్రిల్ లో డేట్స్ ఇచ్చాడట. హృతిక్, ఎన్టీఆర్ ఇద్దరి కాంబో సీన్స్ అన్నీ ముంబైలో జరుగుతాయని తెలుస్తుంది. జూన్ లేదా జూలైలోనే షూటింగ్ పూర్తి చేసి సినిమా స్పెషల్ ఎఫెక్ట్స్, పోస్ట్ ప్రొడక్షన్ కోసం ఎక్కువ టైం తీసుకుంటారని తెలుస్తుంది. తెలుస్తున్న సమాచారం ప్రకారం వార్ 2 సినిమాను నెక్స్ట్ ఇయర్ ఆగష్టు కి రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. 2019 లో వచ్చిన వార్ సినిమాకు సీక్వెల్ గా వార్ 2 వస్తుంది. అయితే వార్ లో ఉన్న హృతిక్ ఈ పార్ట్ 2 లో కొనసాగుతుండగా అందులో నటించిన టైగర్ ష్రాఫ్ బదులుగా తారక్ వచ్చి చేరాడు. ట్రిపుల్ ఆర్ తో పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న ఎన్.టి.ఆర్ వార్ 2 లో భాగం అవ్వడంతో ఆ ప్రాజెక్ట్ పై అంచనాలు డబుల్ అయ్యాయి.

# 19 ఏళ్ళ కెరీర్.. ఇలాంటి డైరెక్టర్‌ను చూడలేదు: తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా.. ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 19 ఏళ్లు అవుతున్నా.. ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. అందం, అభినయంతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న ఈ అమ్మడు.. బాలీవుడ్ లో వరుస ప్రాజెక్టుల్లో నటిస్తోంది. సినిమాలు, వెబ్ సిరీస్ లతో సందడి చేస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోలందరితో ఆడిపాడిన తమన్నా.. ఇప్పుడు మరో తెలుగు సినిమా చేస్తోంది. అయిన ఓదెల రైల్వే స్టేషన్ మూవీకి సీక్వెల్ గా ఓదెల–2 తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్ లో హెబ్బా పటేల్ లీడ్ రోల్ పోషించింది. ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇటీవల మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్.. తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. పోస్టర్ లో తమన్నా లుక్ చూసి ఒక్కసారిగా అంతా షాకయ్యారు. పెద్ద జట్టుతో ఢమరుకం చేతబట్టి శివశక్తిగా తమన్నా కనిపించింది. అయితే ఈ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో డైరెక్టర్ సంపత్ నంది ఆనందం వ్యక్తం చేశారు. ఆ సినిమాకు సంపత్ నంది క్రియేటర్‌గా వర్క్ చేస్తున్నారు. అలాగే ఆయన సహా నిర్మాతగా కూడా ఉన్నారు. ఇక కాదు తమన్నా లుక్ కోసం కాస్ట్యూమ్ డిజైనింగ్ నుంచి పోస్టర్ డిజైనింగ్ వరకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ స్పెషల్ థ్యాంక్స్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆ పోస్ట్ కు తమన్నా రిప్లై ఇస్తూ సంపత్ నందిపై ప్రశంసలు కురిపించింది. "ఏదైనా సినిమా తీయడం అనేది అందరూ కలిసి సమన్వయంగా పనిచేయడమని నేను ఎప్పుడూ గట్టిగా నమ్ముతాను. ఒక్కరి



విజన్ తో మూవీ మొదలైనా టీమ్ అంతా కలిసి పనిచేస్తే మంచి అవుట్ పుట్ వస్తుంది. సంపత్ నంది దీన్ని బాగా అర్థం చేసుకున్నారు. నా 19 ఏళ్ల సినీ కెరీర్ లో సంపత్ నంది లాంటి పర్సన్ ను, ఇలా ప్రతి ఒక్కరి సహకారాన్ని ప్రశంసించడం ఎప్పుడూ చూడలేదు. అందరూ సమష్టిగా కలిసి పనిచేస్తే పోస్టర్ ఫైనల్ లుక్ వచ్చింది. అది అందరికీ నచ్చింది" అని తమన్నా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్నా.. ఇప్పటికే సంపత్ నంది డైరెక్షన్ లో రచ్చ, బెంగాల్ టైగర్, సీటీమార్ సినిమాల్లో నటించింది. మరోవైపు, ఓదెల–2కు అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్ తో కలిసి సంపత్ నంది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, కేజీఎఫ్ ఫేమ్ వశిష్ఠ ఎన్ సింహా కూడా ఈ సీక్వెల్ లో నటిస్తున్నారు. మరి ఈ సినిమాతో తమన్నా ఎలా అలరిస్తుందో చూడాలి.




# దీపికా పదుకొనె డిమాండ్‌కి నిర్మాతలు షాక్..!

భాషతో సంబంధం లేకుండా ఈమధ్య అన్ని సినిమాలు నేషనల్ వైడ్ గా సూపర్ స్టామినా చూపిస్తున్నాయి. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాల ప్రభంజనం గురించి తెలిసిందే. బాహుబలితో మొదలైన ఈ ప్రస్థానం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో తెలుగు సినిమా అంటే ఒకప్పుడు చిన్న చూపు చూసిన తారలంతా కూడా ఇప్పుడు ఇక్కడ ఛాన్స్ వస్తే నటించేందుకు రెడీ అనేస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపికా పదుకొనె, జాన్వి కపూర్, శ్రద్ధ కపూర్, దిశా పటాని, కియరా అద్వాని తెలుగు సినిమాల్లో నటిస్తున్నారు. న్యూడ్ సీన్ పై నటి సంచలన వ్యాఖ్యలు! ప్రభాస్ కల్కి సినిమాతో తొలిసారి తెలుగు సినిమా చేస్తుంది దీపిక పదుకొనె. వైజయంతి మూవీస్ బ్యానర్ లో 500 కోట్ల పైన బడ్జెట్ తో వస్తున్న కల్కి సినిమాలో నటించేందుకు దీపిక పదుకొనె 10 కోట్ల దాకా రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. బాలీవుడ్ లో కూడా సినిమాకు 10 నుంచి 15 కోట్ల దాకా పారితోషికం అందుకుంటున్న దీపిక పదుకొనె తెలుగు సినిమాల్లో కూడా అదే రేంజ్ డిమాండ్ చేస్తుంది. కల్కి సినిమా తర్వాత అల్లు అర్జున్ త్రివిక్రం కాంబినేషన్ లో రాబోతున్న సినిమాలో కూడా దీపిక పదుకొనె హీరోయిన్ గా నటిస్తుందని టాక్. ఈ సినిమాలో నటించేందుకు అమ్మడు భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుందట. కల్కి సినిమాకు 10 కోట్ల దాకా తీసుకున్న అమ్మడు అల్లు అర్జున్ సినిమాకు మరో ఐదు కోట్లు అదనంగా అడుగుతుందని తెలుస్తుంది. అంటే ముచ్చటగా 15 కోట్ల దాకా దీపిక డిమాండ్ చేస్తుంది.

నేషనల్ వైడ్‌గా దీపికాకు ఉన్న ఫాలోయింగ్ క్రేజ్ దృష్టిలో పెట్టుకుంటే ఆమె అడిగిన రెమ్యునరేషన్ సరైనదే అని చెప్పొచ్చు. అల్లు అర్జున్ త్రివిక్రం ఈసారి పాన్ ఇండియా సబ్జెక్ట్ తో వస్తున్నారని తెలుస్తుంది.

గుంటూరు కారం తర్వాత త్రివిక్రం కొద్దిపాటి గ్యాప్ తీసుకుని అల్లు అర్జున్ తో సినిమా మొదలు పెట్టాలని చూస్తున్నారు. పుష్ప 2 రిలీజ్ వరకు బన్నీ బిజీ కాబట్టి ఈలోగా కథ పూర్తి చేసుకునే ఆలోచనలో ఉన్నాడు గురూజీ. సినిమాలో దీపిక పదుకొనె హీరోయిన్ అనగానే అల్లు ఫ్యాన్స్ సినిమాపై మరింత ఎగ్జైటెడ్ గా ఉన్నారు. పుష్ప 2 తర్వాత బన్నీ ఇమేజ్ మరింత పెంచేలా ఈ సినిమా ప్లాన్ చేస్తున్నారు త్రివిక్రం.



# జక్కన్న కోసం మహేష్.. ఎన్నేళ్ళు?

రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పాన్ వరల్డ్ మూవీగా ఈ సినిమాని కెఎల్ నారాయణ నిర్మించబోతున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత రాజమౌళి చేయబోయే సినిమా ఇదే కావడంతో ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతోనే హాలీవుడ్ లెజెండరీ దర్శకులని జక్కన్న మెప్పించారు. అలాగే ఆస్కార్ రేసులో కూడా నిలబడి బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డుని నాటునాటు పాటకి గాను అందుకున్నారు. ఈ కారణంగా సూపర్ స్టార్ తో చేయబోయే సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. జక్కన్న కూడా ఈ అంచనాలని అందుకోవడానికి పక్కా ప్లానింగ్ తోనే మూవీ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విజయేంద్రప్రసాద్ ఈ మూవీ కథ సిద్ధం చేశారు. సినిమా రెండు భాగాలుగా ఈ చిత్రం ఉండే అవకాశం ఉందని గతంలో విజయేంద్రప్రసాద్ చెప్పారు. రెండు భాగాలుగా అంటే బాహుబలి సిరీస్ కోసం ఎంత టైం తీసుకున్నారో అంతే స్థాయిలో ఈ మూవీకి కూడా తీసుకునే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఇప్పటి వరకు సినిమాకి సంబంధించి ఎలాంటి అఫీషియల్ ప్రకటన రాలేదు. అయితే మహేష్ బాబు ఫారిన్ లో జక్కన్న సినిమాలో క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా సిద్ధం అవుతున్నాడు అనే ప్రచారం నడుస్తోంది. త్వరలో మూవీ వర్క్ షాప్ స్టార్ట్ చేసే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని కూడా టాక్ వినిపిస్తోంది. అలాగే మహేష్ బాబుకి జోడీగా హాలీవుడ్ బ్యూటీని హీరోయిన్ గా ఖరారు చేశారని, కీలక పాత్రల కోసం హాలీవుడ్ నటులని ఎంపిక చేసే పనిలో రాజమౌళి ఉన్నారని కథనాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇక ఈ సినిమా కోసం రాజమౌళి ఏకంగా సూపర్ స్టార్ నుంచి ఐదేళ్ల సమయాన్ని తీసుకుంటున్నారంట. రెండు పార్ట్స్ కి కలిపి ఐదేళ్ల సమయం కేటాయించడానికి మహేష్ బాబు కూడా ఇప్పటికే ఒప్పుకున్నారని తెలుస్తోంది. బాహుబలి సిరీస్ కోసం ప్రభాస్ కూడా ఏకంగా ఐదేళ్ల సమయం కేటాయించారు. తరువాత ఆర్‌ఆర్‌ఆర్ మూవీ కోసం తారక్, రామ్ చరణ్ మూడేళ్ళ టైం జక్కన్నకి ఇచ్చారు. ఇప్పుడు మహేష్ బాబు పాన్ వరల్డ్ మూవీ కోసం ఐదేళ్ల సమయాన్ని రాజమౌళికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక మొదటి భాగం సినిమా 2026 లో లేదా 2027 లో రావచ్చు. ఇక మరో భాగం 2029 లో రిలీజ్ కావచ్చు. మొత్తంగా జక్కన్న కోసం 5 ఏళ్ళ టైమ్ ఇస్తున్న మహేష్ మరో సినిమా వచ్చేసరికి 2030 దాటే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.